

# అస్థిరుడు

ఆదర్శాలూ, ఆశయాలూ అందరికీ ఉంటాయనే చెప్పవచ్చు. కొందరు కొన్ని ఆశయాలకోసం బ్రతుకుతారు. కొందరు కొన్ని ఆదర్శాలు పెట్టుకొంటారు. వాటికోసమే జీవిస్తుంటారు. అల్లా జీవిస్తున్నామనే అంటారు. కొందరు ఏ ఆశయాలూ లేకుండా సుదీర్ఘమైన జీవితాలు గడిపివేస్తూంటారు. ఆ మాట అంటే ఏమిటో కూడా తెలియకుండానే కాలం వెళ్ళబుచ్చుతారు. మన మెవ్వరైనా వాళ్ళను నిలవేసి "ఏమయ్యా ఇల్లా నడుస్తున్నావు?" అని అడిగితే మనవంక ఎగాదిగా చూసి తర్వాత కొంత ఆశ్చర్యపడి ఓ చిరునవ్వు తెచ్చిపెట్టుకొని "ఏమో మాకు మట్టుకూ ఏం తెలుసు! ఏదో ఇల్లా నడుస్తున్నాం—అంతే" అంటారు.

ఆ మాట కొందరి హృదయాలలోనుండి వస్తుంది. కొందరికి పెదవుల చివరనుండి వస్తుంది. కొందరు తాము చాలకాలంగా అనుకొన్న ఆశలూ, ఆశయాలూ నిరాశలు కాగా వ్యథిత హృదయులై అలా అంటారు. కొందరు అనాలోచితంగా అలా అనేస్తారు.

రామారావు పెద్ద ఆశయాలు కల మనిషని చెప్పడానికి వీల్లేదు. అల్లా అని ఏ ఆశయాలూ లేనివాడని నిష్కర్షగా అనడానికీ అవకాశం లేదు. అతనెందుకు అల్లా ప్రవర్తిస్తాడో మనకేమీ అర్థంకాదు సరికదా అతనికీ అంతు పట్టదు. అసలు పట్టించుకోడు. తనకున్న దానిలో ఎకరం పొలం అమ్మేసి—స్వగ్రామానికి దగ్గరిలో వున్న కాలేజీలో చదువుకోక ఎక్కడో రెండు వందల మైళ్ళ దూరంలో వున్న మదరాసు వెళ్ళి లయోలా కాలేజీలో చదువుకోవడ మేమిటో? ఆ డిగ్రీ పుచ్చుకోవడమే నీ ఆదర్శమట్రా అని అన్న అడిగితే "ఛా ఛా ఆ వెధవడిగ్రీ వస్తేంత రాకపోతే ఎంత" అన్నాడు. పోనీ ఆ డిగ్రీవల్లా—ఆ మదరాసు జీవితం వల్లా తన కేమన్నా అధికంగా విజ్ఞానమూ, పట్టణవాసపు నాగరికతా ఏ కొంచమైనా అబ్బాయేమో అని అలాగని అడిగితే అక్కడకు వెళ్ళకుండా వుంటేనే ఎక్కువ విజ్ఞానాన్ని అందుకోగలిగి వుండేవాణ్నని అంటాడు.

కనుక రామారావుకు ఆ డిగ్రీ పుచ్చుకోవడము కానీ, విజ్ఞాన సముపార్జన కానీ—ఆదర్శాలు కావు. చదువునుండి తిరిగి వచ్చాక ఆరు నెలలు ఊరికేనే గోళ్ళు గిల్లుకుంటూ ఇంట్లో కూచున్నాడు. పోయింది పోగా తన అన్నగారి పేరునా, భార్య పేరునా వున్న పొలం కొంత స్వంత వ్యవసాయంలోకి తీసుకొని పాటుపడితే బావుంటుందని అతని ఇంట్లో కొందరు భావించారు. కాని అతను ఆ పని చెయ్యలేదు. పోనీ అన్నగారు కోరినట్లుగా తను ఏ ఉద్యోగానికీ దరఖాస్తు పడేయ్య లేదు. అన్నగారు నెమ్మదిగా చెప్పాడు. వదినగారు పోరుపెట్టి చెప్పింది. వినలేదు.

తల్లిదండ్రులు చెప్పగా చెప్పగా కొద్ది రోజులపాటు పొలం పనులు చూశాడు. కాని అదీ సాగలేదు. అదేమయ్యా అంటే అది నాకు సరిపడలే దన్నాడు.

ఒకరోజున మా మిత్రుల్లో ఒకాయన అతన్ని బలవంతాన పట్టణం తీసుకొని వెళ్ళి అన్ని ప్రయత్నాలూ తానే శ్రద్ధ తీసుకొని చేసి రామారావుకు ఉద్యోగం వేయించాడు. ఆ ఉద్యోగం రావాలి అంటే ఎన్నాళ్ళు పడుతుందో! ఎంతమందిని ఆశ్రయించాలో!

రామారావు కా ఉద్యోగం అల్లాగా అల్లాగ్గా లభించింది. కాని ఏం లాభం—సరిగ్గా ఆరు నెలలు తిరిగాయో లేదో అతను ఆ ఉద్యోగం మానివేశాడు. మా మిత్రుడు వెళ్ళి గోల పెట్టాడు. విసుక్కున్నాడు. కోపగించుకొన్నాడు. చివరకు గత్యంతరం లేక విచారపడ్డాడు.

ఏమయ్యా రామారావ్—ఎందుకు చెప్పాను వా? ఉద్యోగానికి రాజీనామా యిచ్చావ్ అని అడిగితే "నాకూ, ఆ ఆఫీసరుకూ అతక లేదు" అన్నాడు.

అతక్కపోవడ మేమిటీ! అర్థంలేనిమాట. తనూ—ప్రయత్నంచేసి స్వకీయమైన ప్రజ్ఞనుపయోగించుకొని అతికించుకోవాలి. ఈపాటి మహానుభావుడు దొరకడనా ఏమిటీ ఆ ఆఫీసరు అతనికోసం ప్రత్యేకంగా తాపత్రయ పడటానికి!

ఆ మాటకొస్తే వాదమాడుతూ ఏమన్నానూ ఏదో ఒక సమయంలో అతన్ని "నువ్వొక్క ఫూలువు!" అన్నారు. ఆయ నామాట ఆంగ్లములో అన్నారు. అది ఏమంత తప్పయిన మాట కాదు. బూతుమాట కాదు.

ఊరికేనా అలాగా అనే మాట. అందు లోనూ ఆఫీసరు అన్న మనిషి అనుభవించలేని క్రింది గుమాస్తా ఏదో తప్పు చేసినప్పుడు అంత మాత్రపు మాట అనడూ? ఎవ్వరో నూటికీ, కోటికీ ఒక్కడుంటాడు అల్లా అనని వాడు. వాళ్లు అల్లా అననూ అంటారు. వీళ్లు పడనూ పడతారు. అంతమాత్రానికే తమ నెత్తిన కత్తి ఊడిపడలేదు లే అనుకొని సమాధానపడి ఊరుకొంటారు. ఏమున్నది లే ఆ పదానికి లోలుగులో అర్థం తీస్తే "ఓయి తెలివితక్కువ వాడా అనేకదా" అని ఒకటి రెండు సార్లు మన స్సులో అనుకొని గుట్టుగా ఊరుకొంటారు. ప్రక్కవాడితో కూడా అనరు, చెప్పరు.

రామారావు అల్లా ఊరుకోలేదు. అతి నా మాటకు మహా గింజుకొన్నాడు. బి. ఏ. ప్యాస యిన వాణ్ని నన్ను పట్టుకొని ఆ మాట అంటాడా అని బాధపడ్డాడు. రోషపడ్డాడు పోనీ ఆ పడేదేదో మనసులోపడి ఊరుకొంటే ఎంత అందంగా ఉంటుంది! లేదు బహిరంగం గానే బాధపడి రోషంతో ఆయనతోనే — మొహంమీదే అప్పటికప్పుడే అడిగాడు — "అల్లా అంటానికి మీకేం అధికారముంది!" అని.

దానిమీద ఆ ఆఫీసరూ, అతనూ మాటా మాటా అనుకొన్నారు. పది నిముషాలు గడవక ముందే వారిద్దరూ హద్దులుమీరి మాట్లాడు కొన్నారు. "ఇల్లాంటి తలబిరుసు గుమాస్తా నాకక్కరలేదు" అన్నారాయన "ఇల్లాంటి అహంకారపు ఆఫీసరు దగ్గర నేనసలే పని చెయ్యను" అన్నాడు రామారావు. ఆయన ఆ మాటకు ఆశ్చర్యపోయారు.

రామారావు అప్పుడే అక్కడే ఆ ఉద్యోగానికి తిలోదకాలు వదిలిపెట్టి బయటకు వచ్చేశాడు.

ఒక్క ఖాళీ వుంటే చెప్పండి — మా మిత్రులు పదిమంది — యోగ్యులు సుమండీ — వారి యోగ్యతా పత్రాలతో జతపరచిన దరఖాస్తులు పట్టుకొస్తారు — రాను పోను ఖర్చులు భరించుకొని. మీరా ఉద్యోగమేదో ఇచ్చి రోజూ పొద్దున్న సాయంకాలం ఓపిక పనిచేశానప్పుడు ఒట్టి పూలుపు — అనండి పడతారు — నమ్మకంగా వినయంగా పడతారు. రోజులూ — అటువంటివి! అంతమాత్రానికి ఆ ఉద్యోగం చాలించుకొన్నందుకు చాలా బాధపడ్డాను. అంత అల్లా ఆత్మగౌరవం కాపాడుకోవడమే నీ ఆశయమూ అంటే సమాధానం చెప్పడు. అసలు ఒకని మోచేతి క్రింద కౌకరీ చేయడం నాకు ఇష్టం లేదని నిర్ధారణగా, నిక్కచ్చిగా చెప్పేస్తే ఏ తగవూ ఉండదు. కాని అతి నల్లా అననూ అనడు — అందుకని అనా సుణంగా నడకనూ నడవడు.

ఆ ఉద్యోగం మానేసిన నెలకే ఒక కమిషన్ కొట్లో ఒక మార్వాడీ గుమాస్తాగా పనిలో ప్రవేశించాడు రామారావు.

వాళ్లు ప్రొద్దస్తమానమూ పని చేయించు కొన్నారు. అన్నిటికీ అతనే సంపాగు. కొంత మాట గౌరవం అధికంగా కనిపించినా పని ఎక్కువ. 'నెలకెంత' అని జీతం విష యంలో ఖచ్చితమైన ఏర్పాటు వున్నా పని విషయంలో రోజుకు ఇన్ని గంటలూ అని నిర్ధారణ లేనేలేదు. అల్లా నతమతమవుతూ ఆ పనిలో అతను రెండేళ్లు ఎలా వున్నాడా అని ఆశ్చర్యపడ్డాను నా మట్టుకు నేను.

పోనీ ఆ జీవితం అదోలా స్థిరపడుతుంది లే. అందులోనే అతను అభివృద్ధిలోకి వస్తాడు అని అనుకొంటూ ఉండగా రామారావు అక స్మాత్తుగా, అకారణంగా ఆ ఉద్యోగం మానివేశాడు. అతని అన్నగారు వచ్చి "అదే మిరా తమ్ముడూ అల్లా చేశావ్ — ఏదో నెలకో వంద రూపాయలు గిట్టుతూనే ఉన్నాయికదా — దేనికి నువ్వీ ఉద్యోగం మానేశావ్" అని నెమ్మదిగా అడిగాడు. అతను నిట్టూర్చి కుండా సమాధానం చెప్పాడు — "ఆ పని నాకు అతకలేదు" అని. ఏమన్నా బాగుంది ఈ వ్యవహారం? ఒకసారేమో తనకూ, తనపై అధికారికీ అతకలేదూ! మరొకసారేమో తనకూ, తన ఉద్యోగధర్మానికి అతకలేదూ! ఏమైనా అర్థం ఉండాలి అనే మాటకు! పోనీ ఏదో భాగ్యవంతుడైతే హాయిగా, నిశ్చింతగా కాలుమీద కాలు వేసుకొని దర్జాగా సోఫాలలో కాలం గడపవచ్చు — అప్పుడు అతి నా మాట అంటే కొంత కాకపోతే కొంతైనా అర్థం వుంటుంది.

అలాంటివాటికి ఎవరితోనైనా, దేనితో నైనా అతక్కపోయినా జీవితంలో అట్టే ప్రమాదం లేదు. పూవులచుట్టూ తిరిగే తుమ్మెద ల్లాగా అతని చుట్టూ అనేకమంది చేరతారు. ఆ పూలకు కొన్ని ముళ్లు ఉన్నా భయంలేదు. వాటిని తప్పించుకొనే చేంతాయి ఆ చేతులి. అప్పుడతనికి వారితో అతికినా అతుకుతుంది — అతక్కపోతే పోతుంది. మరేమీ వెంగ లేదు. నిత్యజీవితపు కనీసపు అవసరాలను తీర్చుకో డానికి ఉద్యోగాలు చేస్తున్నవాళ్ళు అలా అంటే ఎలా చెప్పండి?

అలా ఆ ఉద్యోగం మానేసిన తర్వాత అతను ఆర్థికంగా చాలా ఇబ్బంది పడ్డాడు. పడడు మరి? అందుకే దిగులు పడ్డాడు. మళ్లా వుద్యోగం కోసం ప్రయత్నం చెయ్యక తప్పింది కాదు. అతని ప్రయత్నాలు ఎప్పటికప్పుడు సత్ఫలితాలను ఇవ్వకనూ పోలేదు.

అతనికి ఉద్యోగాలు కొదవ కాయి. కొన్నాళ్లు అందరులో బ్యాంకులో పని చేశాడు. కొన్నాళ్లు విశాఖపట్నంలో కలెక్టరు ఆఫీసులో గుమాస్తాగా ఉన్నాడు. రెండేళ్లు మద్రాసులో ప్రభుత్వోద్యోగం చేశాడు. నాలుగేళ్లు పూనాలో మిలటరీలో గుమాస్తా ఉద్యోగం వెలగబెట్టాడు. కానీ ఆ మిలటరీ ఉద్యోగం మరొక్క సంవత్సరం చేసినా అన్నివిధాలా నిలిపించుకొనేవాడు. యుద్ధం తీరా మూడో సంవత్సరంలో అయిపోతుం దనగా అక్కడ గొడవలతో నో కేసులోకో పార పోయి వచ్చాడు. అతని అదృష్టం బాగుంది కనుక అతను ప్రమాదం నుంచి తప్పుకున్నాడు. అల్లాగా రామారావు బి. ఎ. అయినప్పటికీ ఏ ఉద్యోగంలో స్థిరపడలేదు. ఎప్పుడడిగినా ఒక్కటే సమాధానం — అతకలేదు — అతకలేదూ అని.

ఆ మాటకొస్తే అతనికి ఎప్పుడూ ఏది అతి కింది గనుక — నిజం అడిగితే నాకూ అప్పుడప్పుడు చిన్నప్పుడు మైసూర్కు లో చదువుతున్నప్పటి నుంచీ అతను అంతేగదా!

నేనుండగా ఒకచోట నుంచే అరుగు తర్వాత అరుగు మారుస్తూ చేసుకొంటూ వచ్చాడు. అప్పట్లోనుంచి ఆ గదిని ఆయా గదుల్లోని తాళాలు, మూడో ఫారం నుంచీ ఆరో ఫారం దాకా ఆ కనిష్ట హైస్కూలు చదువు అయ్యేలోగా అతను రెండు స్కూళ్లు మార్చాడు. అదేమంటే ఆ స్కూలుతో నో — ఈ స్కూలుతో నో పడలేదనేవాడు. మేమంతా పున్నపురోగ్య పున్న కళాశాల అని అంటిపెట్టుకొని వుంటే, అతను ఇంటరు చదివి సంవత్సరం చదివాడేమో, రెండవ సంవత్సరం గుంటూరులో చదివాడు. ఇంటరులో సైన్సు గ్రూపుతో చదివినవాడేలా బి. ఏ. లోకి వచ్చేసరికి — మరేం బుద్ధిపుట్టిందో ఏమో ఫిలాసఫీని ఇంగ్లీషు గ్రూపు పుచ్చు కొన్నాడు. పోనీ ఆ బి. ఏ. అయినా గుంటూ రులో చదివాడా — అనవసరంగా మద్రాసు వెళ్లాడు.

అతను పట్టుమని ఒక్క గంటసేపు ఒక్క పుస్తకమైనా జాగ్రత్తగా చదివిన పాపాన పోలేదు.

వరుసగా పది పద్యాలు అప్పచెప్పలేడు. కాని — అది కవులనుంచి ఆధునిక కవుల దాకా వారివారి గ్రంథాలలోని లోపాలను ఏవో ఎత్తి చూపిస్తాడు. అవహేళన చేస్తాడు. నన్నయ కవిత్వంలోనే తప్పు లున్నాయని ఏదో ఒకటో, రెండో ఉదాహరణలు చూపిస్తూ మాటిమాటికీ అవహేళనం చేస్తుంటే ఎవరికీమాత్రం మానం ఈ బుద్ధి పొప్పుంది — ఎక్కడో ఓచోట గడుడు తల్లిని అంటు

తీక్షణంగా అని సంబోధించాడట — అదే నన్నయ చేసిన మహాపరాధం. ఆ ఒక్క ముక్క తీసుకొని ఔచిత్యా నౌచిత్యాలను గూర్చి మనకు పాఠాలు చెబుతాడు. అందుకే అతను చాలా మందికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ విరోధి అయ్యాడు. ఎవరైనా నాలుగు పద్యాలు క్రొత్తగా వ్రాసి అతని దగ్గరకు ఎంతో సంబరపడుతూ చూపిస్తే — అతను వాటిని రెండుసార్లు పైకీ క్రిందకూ చూసి చటుక్కున చప్పరించేసి నాల్గు నిముషాలు గడవకముందే పది తప్పులు చూపిస్తాడు.

"ఇక్కడ గా అర్ధం — ఇక్కడ దుష్ప్రయోగం తెప్పు — అదుగో — ఆ సంధి — చిన్నయసూరి చచ్చినా ఒప్పుకోడు. ఓ రేయి నువ్వసలు పద్యాలు వ్రాయటం మానేయరా" అంటాడు. పాపం ఆ వ్రాసినవాడు కష్టపడతాడే కానీ నన్ను అనుకోకుండా. తనూ వ్రాస్తాడు. పదిహేళ్ళో వచ్చి మాకు వినిపిస్తాడు. తన పద్యాల్లోనూ కొన్ని తప్పులు నింపాదిగా వెదికితే తప్పు లన్నవి లేకుండా పోవు. వాటిని పొరపాటునో — చనువు వుండటం చేతనో చూపించామనుకోండి — అంతే ఎగిరిపడతాడు. వెయ్యి చెప్పండి — లక్ష చెప్పండి — ఒప్పుకోడు. అల్లాంటి సమయాల్లో అతనికి కొంచెం కోపం వచ్చిందా ఇహ మన మీద విసిరే బాణాలకు హద్దూ పద్దూ ఉండదు. "ఓ రేయి అసలు నా కవిత్వం అర్థం చేసుకోడానికి ప్రజ్ఞ కావాలి — పాండిత్యం కావాలి — అప్పుడు కాని తాహతు నీకు లేదు పొమ్మంటాను." అంత మాట అతను అన్నాక ఇహ వాదించి ఏం ప్రయోజనం? కాని ఒక విషయం మాత్రం వుంది. ఇలా కాళిదాసు కావ్యాల్లోనూ, అటు షేక్స్పియరు నాటకాల్లోనూ తప్పులు చూపిస్తూ అవహేళన చేస్తుంటే మా మిత్రుల్లో ఇతరుల సంగతి ఎల్లా వున్నా నాకు మటుకూ మనస్సులో కష్టంగానే వుంటుంది. పోనీలే అది సాహిత్య విషయం కదా అని సహించి ఊరుకొంటే ఇహ అన్ని విషయాలపట్లా సమానమే చూపించాల్సి వస్తుంది కదా! రాజకీయ చర్చ వచ్చినా అంతే — మత చర్చ వచ్చినా అంతే!

ఏదో మత విషయికమైన చర్చ వచ్చి విశిష్టాద్వైతంలో ఉన్న ఆధిక్యతను నేను కొన్ని విధాల చెప్పితే అంతా విని ఒక్క మాటతో క్షణంలో తృణీకరం చేస్తాడు. ఎల్లా అతనితో నెగడం. అతని కా విషయాల్లో నిర్దిష్టమైన, స్పష్టమైన అభిప్రాయాలు లేవనే నా నమ్మకం.

అతని యింట్లో పుస్తకాలు చాలా ఉన్నాయి. అతను ఇంగ్లీషు బి. ఎ. కనుక వాటిల్లో చాలావరకు ఆంగ్ల గ్రంథాలయి ఉండవచ్చునని మీరు అనుకోవచ్చు. కాని నిజానికి అలా కాదు. అవన్నీ తెలుగు పుస్తకాలు. కొన్ని తెలుగు వ్యాకరణ గ్రంథాలూ — కొన్ని సైన్సు పుస్తకాలూ మరి కొన్ని ఇతిహాసాలూ. అవన్నీ క్షుణ్ణంగా చదివేసిన పండితుడు — అని అనుకోడానికి నా మనస్సు ఎప్పుడూ ఒప్పుకోదు. పోనీ ఇంటి విషయాలు ఎలా వున్నా, సొంత ఇంట్లో అయినా అతను కలిసి మెలిసి తిరుగుతాడా అంటే....

ఆ యింట్లో రామారావు అంటే చిన్నవాళ్ళకూ, సమవయస్కులకూ భయమున్నూ — పెద్దవాళ్ళకూ — ముసలివాళ్ళకూ అతనంటే కోపమున్నూ.

పెద్దవాళ్ళతో అతనికి అసలు లేదు. కనుక నే వాళ్ళను అతను లెక్క పెట్టడు. వాళ్ళేమో అతని విషయం పట్టించుకోరు. ఇహ ఎటొచ్చీ అతని అన్నగారే అతని విషయం కాస్త అనుకొనేది. ఆయన — తను కాకపోయినా తన తమ్ముడైనా బి. ఎ. ప్యాసయ్యాడు కదా అని సంతోషపడే మనిషి గనుక — సాధారణంగా అతని మాటకు అడ్డు చెప్పేవాడు కాదు గనుక రామారావుకూ కొంత సరిపడింది. అంతే; ఆ మనిషితో తప్ప ఇంట్లో మరెవ్వరితోనూ పొత్తు కుదరలేదు. ఎవరిదాకానో ఎందుకూ చేసుకొన్న భార్యతో సరిపడక పోయెను. వివాహమైన ఏడాదికే ఆ పిల్ల లక్ష్మి దేవిలా అత్తవారింటికి వచ్చింది. కాని ఆ పిల్ల అక్కడ సరిగ్గా నాలుగు నెలలైనా ఉండటానికి అవకాశం లేకపోయింది. రామారావు స్వయంగా తీసుకొని ఆ అమ్మాయిని పుట్టింట్లో దింపి వచ్చాడు. అదేమిరా అని పెద్దవాళ్లు చెప్ప వస్తే విన్నాడా. "ఏమయ్యా బావా దానికీ నీకూ సరిపడకపోవడానికి అసలు కారణం ఏమిటో చెప్పు" అని అతని బావమరిదే వచ్చి బ్రతిమాలి అడిగితే సరియైన సమాధానం చెప్పాడూ?

అటువంటి ప్రశ్నకు అతను ఏం సమాధానం చెప్తాడూ? చెప్పడానికి ఏమైనా ప్రబలమైన కారణాలుంటే నేగా! అన్నింటికి ఒకటే — మూల కారణమైన తన లోపాన్ని తాను — తానుగా గుర్తించగలిగితే ధన్యుడైనట్లే.

రామారావును గురించి నేనీ మధ్యనే కొన్ని మాటలు విన్నాను. నాకు నిజంగా హృదయంలో చాలా బాధగా ఉంది. మధ్య నీ కెందుకయ్యా బాధ — నువ్వేమైనా అమ్మ వంక చుట్టానివా అబ్బ వంక చుట్టానివా! అని మీరు నిష్ఠూరంగా అనవచ్చు అది ధర్మం కాదనే మనవి చేస్తున్నా. అతన్ని గురించి బాధపడే హక్కు నాకు ఉంది. మాది చుట్టరికం కాకపోవచ్చు కాని స్నేహబాంధవ్యం. చుట్టరికం కంటే స్నేహం — అందులోనూ చిరకాల స్నేహం అధికమైందనే నా నమ్మకం. ఏదో కాఫీ హోటలు స్నేహమో — ఏ రైల్లోనో కలిసిన క్షణకాల స్నేహమో అయితే మీరు అల్లాగా అన్నా బాగుంటుంది — నేను సరి ఊరుకోవడమూ బాగుంటుంది. కాని కాదు గా.

మాది బాల్యంనుంచీ వస్తున్న స్నేహం. హైస్కూల్లో చెట్లక్రింద మాద్దని ఒక క్యారేజీలో నే భోజనాలు చేసినవాళ్ళం. మూడవ ఫారంనుండీ పట్టభద్రులయ్యేదాకా విడువకుండా స్నేహితులుగా ఉంటూ వచ్చిన వాళ్ళం. అతని స్వగ్రామంనుంచి అన్నగారు పంపే డబ్బు కాస్త ఆలస్యమయినప్పుడల్లా — ఎన్నోసార్లు అతను నా దగ్గర చేబదుళ్లు పుచ్చుకొన్నాడు. దాని విషయమై మేం మళ్లీ ఎన్నడూ ప్రస్తావించుకొనే వాళ్ళం కాదు....

అప్పుడెప్పుడో చిన్నతనంలో నాలుగు డబ్బులు అప్పుగా ఇచ్చాను కదా అని ఇప్పుడు చెప్తున్నానా అని మాత్రం అనకండి — అల్లా అని అనుకోకండి. అది కాదు అభిప్రాయం. అనవసరంగా అపార్థాలు తీసుకోకండి. చిన్నప్పుడే కాదు. పెద్దవాళ్ళమై ఉద్యోగాలు చేసుకొంటూ ఉన్నప్పుడు కూడా అతను పుచ్చుకోవడం పొసగుతూ వచ్చింది. అందుకని నేను కించిత్తు కూడా బాధ


## ILLUSTRATED BOOKS

*Indian Jewellery, Ornaments And Decorative Designs,* by Jamila Brij Bhusan, with 3 Plates in colour, 471 Line Drawings and over 360 Half-tone Illustrations Rs. 22.

*Paintings of Ishwar Dass.* 12 coloured reproductions of master-pieces of the most famous Indian Artist. Rs. 19.

*Indian Architecture,* by Percy Brown (Hindu and Buddhist), Rs. 22; (Islamic Period), Rs. 19-12.

*Hindu Religion, Customs and Manners,* by P. Thomas, Rs 22.

*Rubaiyat of Omar Khayyam,* by Fitzgerald. Illus. by Sett Rs. 5; Illus. by Pogany, Rs. 9.

*Epics, Myths and Legends of India,* by P. Thomas, Rs. 19.

*India's Army,* by Major D. Jackson. With 14 Coloured Plates, 121 Photographs and 62 line drawings, Rs. 7.

*All-in-One Shikar Book,* by M. Tulloch, (89 Illus.), Rs. 10.

*Trees of India,* by C. McCann. with 78 Coloured Plates, 6 Half-tone Illustrations & 13 Plates of line drawings, Rs. 13.

**TARAPOREVALA'S**

"Treasure House of Books,"

210, HORNBY RD., BOMBAY-1.



“మడిదున్నక బ్రదుకవచ్చు—”

ఫోటో : శ్రీనివాసాచార్య

చెడ లేదు. అతను నేదో అవసరంలో అడిగాడు, ఉండి గనుకా — నామిత్రుడు గనుకా ఏదో కాస్త ఆదుకొన్నా — అంతే. మా యిద్దరి మైత్రీ చిత్రమైనదే కావచ్చు కాని, గాఢమైంది. దృక్పథాలు వేరు కావచ్చు. జీవన విధానాలు వేరు కావచ్చు. అతను నా అభిప్రాయాలను ఎన్నడూ మన్నించకపోవచ్చు— కాని మా మైత్రి గాఢమైందే. ఎందుకంటావా ఈ మాటలన్నీ — అతనికి నీ మీద గౌరవం ఉందని అని అడగవచ్చు.

ఏమో! — నేను చెప్పలేను కూడా. నా పద్ధతులూ అవీ చూచి కొన్నిసార్లు మెచ్చుకొన్నాడు. చాలాసార్లు తప్పులు పట్టాడు. నన్ను గురించి పరోక్షంలో నైనా ఒక్క — మంచి మాటైనా సందర్భం వచ్చినప్పుడు కూడా అన్నవాడు కాదు. కాని నేను ముద్దుగా చిన్న మాటల్లో లలితంగా, మధురంగా చెప్పిన భావాలనే అతను పరిగ్రహించి పెద్ద సమావేశాల్లో చెప్పుకొన్న ఘట్టాలు కొన్ని ఉన్నాయి. అవి నా సొమ్ము మా మిత్రులు కొందరు భావ చౌర్యం చేస్తున్నాడని అన్నా నేను మట్టుకూ ఆ మాట అనలేదు — అనుకోలేదు. పైగా చాలా సంతోషించాను. నన్ను ఆ విధంగా గౌరవించాడని భావించాను. ఆ మాటకొస్తే అతని హృదయంలో ఎక్కడో ఒకమూల నా మీద కొంత గౌరవ భావం లేకుండా ఉండి ఉండదు.

“అసలీ మాట చెప్పు — అతనికి నీ మీద స్నేహభావం ఉందటయ్యా!” అని అడగవచ్చు.

మే మిద్దరమూ అప్పుడప్పుడు కీచులాడుకోవడం చూచి అల్లా అనుకుంటారని తెలుసు నాకు. ‘కీచులాడుకొన్న’ మాట వాస్తవమే. అతను నన్నూ, నా అభిప్రాయాలనూ నిరసించి బాధ పెట్టిన మాటా సత్యమే. దేవుడున్నాడా లేడా? అన్న విషయంలోనూ — నీతి నియమాల విషయాల్లోనూ మేము తగాదా పడ్డాము. చాలాసార్లు వాదించుకొన్నాము. ఆ వాదనలు తరచుగా వాగ్యుద్ధాలుగా, పరిస్పర దూషణలుగా మారిన ఘట్టాలూ ఉన్నాయి. ‘నీ భావాలన్నీ బూజు పట్టాయి’ అన్నాడు. నీ వన్నీ గుడ్డి నమ్మకాలన్నాడు. నేనొకసారి గుడికి వెళ్ళి వస్తుంటే ప్రత్యేకంగా పనిమనిషిలోకి వెళ్ళి ప్రసాదం కోసమే గదరా వెళ్ళింది! అని వెక్కిరించాడు. నీతులూ, నియమాలూ కాలాన్ని బట్టి మారుతుంటాయనీ — మారి తీరాలనీ పూర్వాచారాలన్నీ మన మేమీ పాటించవ నక్కరలేదనీ వాదించాడు.

అయినా నేను ఊరుకొన్నాను. దేవుడు నిజంగానే ఉన్నప్పుడు అతనొకడు లేదంటే — అంతమాత్రానికే లేకుండా పోతుందా! అనుకొని ఊరుకొన్నా. ఇతను వాదనల్లో గాని జీవితంలో నియమాలనూ — సంప్రదాయాలనూ తప్పడం లేదు కదా — మరి బెంగ ఎందుకని సమాధాన పడ్డాను. అందుకే మా మైత్రి చెడ లేదు.

అన్నింటికీ ఏదో సమాధానపడి స్నేహం చెడకుండా చూసుకొన్నాను ఇంతకాలం. అందరం విరోధులమైపోతే ఎవరైనా వాడో అన్న జాలితోనో — అతని మీద ఎందుకో నాకు తెలియకుండానే ఏర్పడి నాటుకొని పోయిన గాఢాభిమానాల కారణంగానో అతని స్నేహాన్ని నిలుపుకొన్నాను. నా కా సహనమూ, ఆ అభిమానం లేకపోతే ఏనాడో మా మిద్దరం విడిపోయ్యేవాళ్ళం.

ఎప్పటి లాగానో ఎందుకూ — క్రిందటి సంవత్సరం క్రొత్తగా మాకో అన్యాయి ఘటి

(మిగతా ౬౪ వ పేజిలో)